DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం 15-03-2026

## బయక్కపేటచక్కెరతొగుప్రాజెక్టు పైపట్టింపేది..?!!



12

- సాగునీరులేక పొలాలు బీల్లు గా మారె,,,
- రైతుల ఆశలు అడవా శలేనా?
- ఎన్నొ ఏండ్లుగా ప్రాజెక్టును పట్టించుకున్న నాథుడేడి?
- తూములుపొడై మత్తెక్కిన పోయె.. కాలువల బాగేదనె,,,
- మంత్రి ఆదేశించినా అధికా రులు నిర్లక్ష్యం..

## రాజు వెడ్స్ రాంభాయి కథను తలపించిన

# దారుణం

### కలలో కూడా ఊహించని సన్నివేశం నిజజీవితం లో పునరావృతం

- పెళ్లికి నిరాకరిం చిందన్న కోపంతో యువతిపై ప్రతీకారం
- హెచ్ఐవీ పాజిటివ్ రక్తంతో ఇంజెక్షన్ ఇచ్చిన యువకుడు
- పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం
- అస్వస్థతతో ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు
- వైద్య పరీక్షల్లో బయ టపడిన షాకింగ్ నిజం
- కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఇటీవల విడుదలైన రాజు వెడ్స్ రాంభాయి సినిమా భారీ విజయాన్ని సాధించి ప్రేక్షకుల్లో పెద్ద చర్చకు దారితీసింది. ఆ సినిమాలో ప్రేమించిన జంట పెళ్లి చేసుకోవడాన్ని అడ్డుకోవడానికి కథానాయిక తండ్రి, ఆసుపత్రిలో కాంపౌండర్‌గా పనిచేస్తూ హెచ్ఐవీ రక్తాన్ని ఆమెకు ఎక్కించే దారుణ ఘటనను చూపించారు. సినిమా కథలో చూపిన ఆ క్రూర సన్నివేశం ఇప్పుడు నిజ జీవితంలో జరిగిన ఘటనను గుర్తు చేస్తూ హైదరాబాద్ నగరాన్ని కుదిపేస్తోంది.

4




హైదరాబాద్ క్రైమ్, మార్చి 14 (డిడి9 వార్త):

## పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి

- పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో పేదలకు మెరుగైన వైద్యసేవలు..
- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీలో రాష్ట్రంలో పెద్దపల్లి ప్రత్యేక స్థానం

8



## రైస్ మిల్లర్ల సీఎంఆర్ కష్టాలు

- బియ్యాన్ని సకాలంలో అప్పగించకపోవడం
- ధాన్యం నిల్వ సామర్థ్యం తగ్గడం
- మిల్లుల సామర్థ్యానికి మించి బియ్యం అప్ప గించాలని ప్రభుత్వం ఒత్తిడి
- రవాణా, మిల్లింగ్ చార్జీలు సకాలంలో రాకపోవడం

తెలంగాణ రాష్ట్రంలో రైస్ మిల్లర్లు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. వారికి చెల్లించాల్సిన మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలు, డ్రై ఏజ్ చార్జీలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పాల అవుతున్నారు.

4



- పెళ్లికి నిరాకరిం చిందన్న కోపంతో యువతిపై ప్రతీకారం
- హెచ్ఐవీ పాజిటివ్ రక్తంతో ఇంజెక్షన్ ఇచ్చిన యువకుడు
- పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం
- అస్వస్థతతో ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు
- వైద్య పరీక్షల్లో బయ టపడిన షాకింగ్ నిజం
- కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

# రాజు వెడ్స్ రాంభాయి కథను తలపించిన దారుణం

## కలలో కూడా ఊహించని సన్నివేశం నిజజీవితం లో పునరావృతం




ఇటీవల విడుదలైన రాజు వెడ్స్ రాంభాయి సినిమా భారీ విజయాన్ని సాధించి ప్రేక్షకుల్లో పెద్ద చర్చకు దారితీసింది. ఆ సినిమాలో ప్రేమించిన జంట పెళ్లి చేసుకోవడాన్ని అడ్డుకోవడానికి కథానాయిక తండ్రి, ఆసుపత్రిలో కాంపౌండర్‌గా పనిచేస్తూ హెచ్ఐవీ రక్తాన్ని ఆమెకు ఎక్కించే దారుణ ఘటనను చూపించారు. సినిమా కథలో చూపిన ఆ క్రూర సన్నివేశం ఇప్పుడు నిజ జీవితంలో జరిగిన ఘటనను గుర్తు చేస్తూ హైదరాబాద్ నగరాన్ని కుదిపేస్తోంది.

4

హైదరాబాద్ క్రైమ్, మార్చి 14 (డిడి9 వార్త):

**హైదరాబాద్ క్రైమ్, మార్చి 14 (డిడి9 వార్త):**

హైదరాబాద్‌లోని పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన స్థాని కంగా తీవ్ర కలకలం రేపింది. పోచారం ప్రాంతా నికి చెందిన మనోహర్ అనే యువకుడితో బాధిత యువతికి కొంతకాలం క్రితం వివాహం నిశ్చయ మైంది. పెళ్లి ఏర్పాట్లు జరుగుతుండగానే మనో హర్‌కు హెచ్ఐవీ ఉన్నట్టు తెలిసింది. ఈ విషయా న్ని తెలుసుకున్న యువతి, ఆమె కుటుంబ సభ్యులు ఆ పెళ్లిని నిలిపివేశారు. అయితే ఆ నిర్ణయం మనోహర్ మనసులో తీవ్ర కక్షగా మారింది. ప్రేమ పేరుతో మొదలైన పరిచయం క్రమంగా ప్రతీకార భావనగా మారి చివరికి అమానుష చర్యకు దారి తీసింది. ఈ నెల 11న యువతి ఇంటికి వెళ్లిన మనోహర్ మరోసారి పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. యువతి తన నిర్ణయాన్ని మార్చుకోకపోవడంతో ముందుగానే సిద్ధం చేసుకున్న సిరంజితో హెచ్ఐవీ పాజిటివ్ రక్తాన్ని బలవంతంగా ఇంజెక్ట్ చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఘటన అనం తరం యువతి తీవ్ర అస్వస్థతకు గురైంది. వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షలు నిర్వహించి అసలు విషయం బయటపెట్టారు. ఒక్కసారిగా ఆ కుటుంబం మీద



విషాద మేఘాలు కమ్ముకు న్నాయి. తన కుమార్తె పరిస్థితిని చూసి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “పెళ్లి చేసుకోను అని చెప్పినందుకు మా అమ్మాయి జీవితాన్ని ఇలా నాశనం చేస్తాడని ఊహించలేదు” అంటూ కన్నీళ్లు పెట్టుకుం టున్నారు. బాధిత యువతి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు మనోహ ర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తు న్నారు. ప్రస్తుతం యువతి ఆరోగ్య పరిస్థితిని వైద్యు లు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం.

### ఈ ఘటనతో సమాజంలో మరోసారి కీలక చర్చ ప్రారంభమైంది.

ప్రతీకారం ఎంత క్రూరంగా మారుతుందో, వ్యక్తిగత నిర్ణయాలను గౌరవించకపోతే ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో ఈ ఘటన స్పష్టం చేస్తోంది. అలాగే సినిమాల్లో చూపించే కొన్ని సన్నివేశాలు సమాజంపై ఎలా ప్రభావం చూపుతాయనే అంశం కూడా చర్చకు వస్తోంది.

### ఇది కేవలం ఒక క్రైమ్ కథ మాత్రమే కాదు...

ఒక యువతి జీవితంపై పడిన తీవ్రమైన గాయం...ఒక కుటుంబం కన్నీళ్లలో మునిగిపోయిన విషాదం... ప్రతీకారం అనే భావన ఎంత ప్రమాదకరంగా మారుతుందో చూపించిన సంఘటనగా నిలిచింది.



# రామగుండం ఎమ్మెల్యే దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు

**డిడి9వార్త / రామగుండం మర్చి 15:**
ఈరోజు స్థానిక రామగుండం శాసనసభ్యులు మన ప్రియతమ నాయకులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మరియు మనాలి ఠాగూర్ పెళ్లిరోజు పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోదండ రామాలయంలో అర్చన మరియు ప్రత్యేక పూజలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అతిధులు డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య మరియు టి పి సి సి సెక్రెటరీ కాల్వ లింగస్వామి

మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి తమ వంతుగా శ్రీరామ చంద్రునికి సీతమ్మకు లాగా ఎల్లప్పుడూ తన వెంట ఉండి బడుగు బలహీన వర్గాలను ఆదుకొని ప్రతి వారిని ప్రేమతో హక్కును చేర్చుకునే ఈ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆ భగవంతుని కోరుకుంటూ ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వారి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా నడపాలని ఆ భగవంతుని వేడుకుంటున్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎం రవికుమార్,గట్ల రమేష్, ముస్తఫా ,నెల కంటి రాము, దులికట్ట సతీష్,మానస, శరత్, కొమ్ము వేణు,దొంత శ్రీనివాస్, ఫజల్, నాయిని ఓదెలు యాదవ్, కొప్పుల శంకర్, సుతారి లక్ష్మణ్ బాబు,బాలరాజు కుమార్, సింహాచలం, రేణిగుంట్ల తిరుపతి, స్వప్న,గజబింకర్ బాబు, బైరి రాజకుమార్,నాంపల్లి కంకణాల రాజు.అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# దారి మర్లుతున్న గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు

- **తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు.**
- **పారిశ్రామిక ప్రాంతంలో వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి.**

**డిడి9వార్త / రామగుండం మర్చి 15:**
ఇరాన్ ఇజ్రాయిల్ దేశాల మధ్య యుద్ధ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా కూడా గ్యాస్ కొరత అనేది రోజురోజుకు తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో ఇదే అదనుగా కొందరు వ్యక్తులు పారిశ్రామిక ప్రాంతంలో గ్యాస్ దారిమర్లిస్తున్నారాని వెంటనే దీని పైన సివిల్ సప్లై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) గోదావరిఖని పట్టణ కార్యదర్శి అట్ల శివకుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుద్ధ నేపథ్యంలో రోజురోజుకు గ్యాస్ కొరత తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో పారిశ్రామిక ప్రాంతంలో గృహ వినియోగదారులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు హాస్టల్లో ఉంటున్న యువతీ యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సందర్భంగా గుర్తు చేశారు. కొంతమంది గ్యాస్ సప్లై చేసే వ్యక్తులు ప్రజల అత్యవసర పరిస్థితులను ఆసరాగా చేసుకుని ఏకంగా గృహ వినియోగ సిలిండర్లకు 2000 నుండి



2200 వరకు వసూలు చేస్తున్నారని దీనికి కారణం సంబంధిత అధికారుల నియంత్రణ లేకపోవడం అని వారు మండిపడ్డారు. మరోవైపు వంటకు ఉపయోగించే కట్టెలను వ్యాపారులు క్వింటాలుకు 500 నుండి 800 వసూలు చేయడం గమనార్ధం. రాష్ట్ర ప్రభుత్వం డొమెస్టిక్ సిలిండర్ల గ్యాస్ కొరత లేకుండా చూస్తామని కేవలం ప్రకటనలకే తప్ప ఆచరణకు నోచుకోలేదని దీని కారణంగా కనీసం గ్యాస్ బుక్ చేసుకుందామన్న టోల్ ఫ్రీ నెంబర్ కలవడం లేదని దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని దీంతోపాటు గృహ వినియోగ సిలిండర్లను పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆన్లైన్లో గ్యాస్ బుకింగ్ సదుపాయం నిలిచిపోయినందున అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పారిశ్రామిక ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు.

## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మహిళలకు

# "ఈద్ కా తోఫా"లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

- **అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఈద్ జరుపుకోవాలని ఆకాంక్షించారు.**

**మణుగూరు. మార్చి 14 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రగతి భవన్) లో శనివారం నాడు రంజాన్ పండుగ సందర్భంగా.. మణుగూరు మండలానికి చెందిన 250 మంది ముస్లిం మహిళలకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు 'ఈద్ కా తోఫా'లను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో అద్దంకి నరేష్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఆర్ఐ గోపి, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనార్టీ అధ్యక్షులు రహీం భాషా, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి, 12 టైర్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, కట్టు మల్లారం సర్పంచ్ జిగిడి ప్రసాద్, లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్, విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, వార్డు సభ్యులు కోలపిన్ని మానస, ఎస్.కె రహీం పాషా, బర్ల శ్వేతను, పోలమూరి రాజు తదితరులు పాల్గొన్నారు.






# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత

- **విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షల్లో నెగ్గాలి**
- **కాసిన్ దేవిపేట సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్**

**ములుగు, మార్చి 14, (ఆదాబ్ హైదరాబాద్) :**
ములుగు మండలం కాశీం దేవిపేట స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ని గ్రామ సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్. పదో తరగతి మీ ఉజ్వల భవిష్యత్తుకి తొలి మెట్టు ఈ పరీక్షల్లో ఒత్తిడి లేకుండా ఆందోళనకు గురికాకుండా సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్లి పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలను సాధించి మన గ్రామ స్కూల్ ఉపాధ్యాయుల నమ్మకాన్ని నిలబెట్టాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్ గారు, గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోష్ గారు, హై స్కూల్ హెచ్ఎం, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం, యూత్ అధ్యక్షులు కార్తీక్ గారు తదితరులు పాల్గొన్నారు.




# చలమన్న, కిష్టన్నల 30వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

- **పి వై ఎల్ రాష్ట్ర కన్వీనర్ పావురాల బిక్షపతి**

**డీ డీ 9 వార్త, ములుగు :**
భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం రాజ్యహింసలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి సాయుధ పోరాటోద్యమంలో అసువులు బాసిన సిపిఐ ఎంఎల్ గోదావరి లోయ ప్రతిఘటన పార్టీ వ్యవస్థాపక ఉద్యమ నాయకులు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి మరియు ప్రతిఘటన పార్టీ నాయకులు కామ్రేడ్స్ సామ అంతిరెడ్డి పూలక్కల నాయకత్వంలో సాయుధ పోరాటం చేసి వారి ఆశయ సాధనాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజా ప్రతిఘటన పార్టీని ఏర్పాటు చేసినటువంటి వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ చలమన్న కామ్రేడ్ కృష్ణన్నలు రాజ్యహింస లో భాగంగా పోలీసుల జరిపిన ఎన్కౌంటర్ లో ప్రాణాలు విడిచి నేటికీ 30 సంవత్సరాలు కావస్తున్నందున వారి త్యాగాలను గత తాలూకా జ్ఞాపకాలను స్మరించుకోవడం కోసం వారి యొక్క 30వ వర్ధంతి సభను ములుగు జిల్లా కేంద్రంలో జరుపబడును. ఈ సభకు విప్లవ పార్టీల సానుభూతిపరులు పౌర హక్కుల నాయకులు విప్లవ పార్టీల అమరవీరుల కుటుంబ సభ్యులు విద్యార్థి మేధావులు ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయగలరని కోరారు.



# అడవికి నిప్పు పర్యావరణానికి ముప్పు

- **లక్ష్మీదేవిపేట సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్**

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామములో అటవీ శాఖ ఆధ్వర్యములో చేపట్టిన అడవిలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యల పై అవగాహన కార్యక్రమము నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సర్పంచ్ వంశావతి మాట్లాడుతూ అడవిలో నిప్పు...పర్యావరణానికి ముప్పు.. అడివి సంరక్షణ సమస్త జీవకోటి పరిరక్షణ అన్న నినాదంతో అవగాహన అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అడవి ప్రాంతాల్లో నేలపై ఆకులు ఎండినా, తుప్పలు వాటి అంతట అవే కుళ్లి నేలపై సారముల ఏర్పడతాయని వాటిని, కాల్చి బూడిద చేయరాదని చెప్పారు. అటవీ ప్రాంతాల్లో కాల్చిన సిగరెట్, బీడీలు, మంటలకు సహకరించే వస్తువులు పడేయా రాదని ఆమె అన్నారు తేనె, చీపుర్లు మొదలగు అటవీ ఉత్పత్తులు సేకరించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో బిట్ ఆఫీసర్ రూప్ కుమార్ తో వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పిజి గ్యాస్ కు ఎలాంటి కొరత లేదు

- **సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు**
- **వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు**



**డీ డీ 9 వార్త, ములుగు :**

పచ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల్లో వంటగ్యాస్ కొరత ఉన్నట్టు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని, రాష్ట్రంలో సైతం ఎల్పిజి గ్యాస్ కి ఎలాంటి కొరత లేదని వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత లేదని అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలను వెంకటాపూర్ మండల ప్రజలు నమ్మొద్దని సూచించారు. గ్యాస్ సరఫరా, నిలువలు, పంపిణీ వ్యవస్థపై సమన్వయంతో పనిచేస్తూ సకాలంలో వినియోదారులకు వంటగ్యాస్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అక్రమ నిలువలు, బ్లాక్ మార్కెట్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. గ్యాస్ సరఫరా పై వస్తున్న అసత్య ప్రచారాలను వెంకటాపూర్ ప్రజలు నమ్మొద్దని, మండల ప్రజలకు గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన అన్నారు. గ్యాస్ సిరపరా విషయంలో సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే సంప్రదించాలని ఆయన సూచించారు.

# రామగుండన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దలని మేయర్ కృషి

**డిడి9వార్త / రామగుండం మర్చి 15:**

మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణ సుందరంగా తీర్చిదిద్దాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణ శుభ్రపరిచే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటా ,బయటా స్వచ్ఛంగా ఉంచుకోవాలనే ఆలోచనతో కార్యాలయ ఆవరణ పరిశుభ్ర పరిచే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు . నిత్యం వందలాది ప్రజలు సందర్శించే నగర పాలక సంస్థ కార్యాలయం పరిసరాలు పరిశుభ్రంగా ఆహ్లాద కరంగా కార్పొరేట్ కంపనీ కార్యాలయం తరహాలో ఉంచాలని అన్నారు.. కార్యాలయం చుట్టూ ప్రకృతి రమణీయమైన ఉద్యానవనాలు పెంచాలని అన్నారు. కార్యాలయం లోపల కూడా చిత్తు కాగితాలు , ఫైళ్ళ దొంతరలు లేకుండా అల్మారాలలో సర్దుకోవాలని అన్నారు. అమృత్ మిత్ర ల సహకారంతో కార్యాలయం



చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించారు . కాగా అంతకు ముందు డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ చిదురాల నాగరాజు తో కలిసి తెల్లవారుఝామున ఆయన 52 వ డివిజన్ కళ్యాణ్ నగర్ , కాకతీయ నగర్ లలో పర్యటించారు , ఊర్వశి థియేటర్ సమీపంలో కొనసాగుతున్న మురుగు నీటి కాలువల్లో పూడిక తొలగింపు పనులను పరిశీలించారు. కాలువ పరిసర ప్రాంత వాసులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పెద్ద కాలువ నుండి దుర్గంధం రాకుండా 2 ఎ మోరీ వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేయించి సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి చేయిస్తామని ఎంఎల్ఎ రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారని అన్నారు. . తమ వీధిలో రోడ్డు సరిగా లేదని కొంత మంది దృష్టికి తీసుకురాగా రెండు నెలల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోను ప్రజలు చెత్త బహిరంగ ప్రదేశాలలో కాలువల్లో పడ వేయకూడదని మునిసిపల్ సిబ్బందికి అందించి సహకరించాలని కోరారు. యాభయ్ రూపాయలు చెల్లిస్తే నెలంతా చెత్త తీసుకువెళ్లడానికి మునిసిపల్ సిబ్బందికి ఇంటి ముందు వస్తున్న నేపథ్యంలో చెత్త బయట పడవేసే వారికి ఇక ముందు జరిమానాలు విధించడం జరుగుతుందని అన్నారు. ఎంఎల్ఎ రాజ్ ఠాకూర్ ఆశయం మేరకు స్వచ్ఛ రామగుండం సాధన లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. కాగా ఈ సందర్భంగా ఇందిరమ్మ పథకం కింద ఇల్లు నిర్మించుకుంటున్న లబ్దిదారు వెంకటేష్ ను అభినందించారు . ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు చేయడాన్ని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్. రాజ్ ఠాకూర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అన్నారు. మొదటగా స్థలం ఉండి ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయిస్తున్నారని అన్నారు . స్థలం లేని వారికి స్థలం చూయించి ఇల్లు నిర్మించే ప్రయత్నం కూడా కొనసాగుతున్నదని అన్నారు. డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్ లతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ . ఇ . గురువీర , ఇ ఇ . పి వి రామన్ , డి . ఇ షాభాజ్ , ఎ ఇ లు తేజస్విని , జమీల్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా సి ఓ లు , ఆర్ పి లు. పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల సీఎంఆర్ కష్టాలు

- **బియ్యాన్ని సకాలంలో అప్పగించకపోవడం**
- **ధాన్యం నిల్వ సామర్థ్యం తగ్గడం**
- **మిల్లుల సామర్థ్యానికి మించి బియ్యం అప్పగించాలని ప్రభుత్వం ఒత్తిడి**
- **రవాణా, మిల్లింగ్ చార్జీలు సకాలంలో రాకపోవడం**
- **అధికారుల వేధింపులతో మిల్లర్లకు తీవ్ర నష్టం**
- **25 శాతం జరిమానాలు, 12 శాతం వడ్డీ లతో మిల్లర్ల నడ్డి విరుగుతుంది**



**డీ డీ 9 వార్త, ములుగు :**

తెలంగాణ రాష్ట్రంలో రైస్ మిల్లర్లు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. వారికి చెల్లించాల్సిన మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలు, డ్రై ఏజ్ చార్జీలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పాల అవుతున్నారు. రైస్ మిల్ ఇండస్ట్రీ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో రైస్ మిల్లులు మూతపడుతున్నాయి. కష్టం మిల్లింగ్ రైసు సకాలంలో అప్పగించకపోవడంతో సమస్యగా మారింది. రైస్ మిల్లులలో నిలువ సామర్థ్యానికి మించి బియ్యం అప్పగించాలని ప్రభుత్వం ఒత్తిడి తేవడం జరుగుతుంది. రైస్ మిల్లర్లకు చెల్లించాల్సిన రవాణా చార్జీలు సకాలంలో రాకపోవడం, మిల్లింగ్ చార్జీలు చెల్లించకపోవడంతో రైస్ మిల్ యజమానులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ములుగు జిల్లాతో కలిపి రాష్ట్రంలో గత ఖరీఫ్లో మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని మరాడించగా 70 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం వస్తే ఎఫ్ సి ఐ కి కేవలం 52 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే పెట్టేందుకు అనుమతులు లభించాయి. ఇంకా మిగతా 18 లక్షలు మెట్రిక్ టన్నుల బియ్యం పెండింగ్లో ఉండడంతో మిల్లుల్లో పేరుకు పోయాయి. తిరిగి రబీ సీజన్ ధాన్యం వచ్చే సమయం ఆసన్నం కావడంతో తిరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లులకు ప్రభుత్వం పంపించే ధాన్యాన్ని ఎక్కడ నిలువ ఉంచుకోవాలని మిల్లర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ విధి విధానాల కారణంగా రైస్ మిల్లర్లు తీవ్ర సంక్షోభంలోకి నె ట్టబడుతున్నారని ఆవేదన చెందుతున్నారు. ములుగు జిల్లా మిల్లర్లకు 2019_20 నుండి 23 2024 ఐదు సీజన్ ల కు సంబంధించిన మిల్లింగ్ చార్జీలు 6 కోట్ల 97 లక్షల 25 వేల 410 రూపాయలు ఫిబ్రవరి 22 నా సివిల్ సప్లై అకౌంట్ లోకి ఎఫ్ సి ఐ వారు జమ చేసినట్లు తెలిసింది. ఇట్టి డబ్బులను మిల్లర్లకు చెల్లించక రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని మిల్లర్లు పేర్కొంటున్నారు. పాత గన్నీలు ఇవ్వాలనే కారణంగా పేమెంట్ చేయడంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పాత గన్ని సంచుల లెక్కలతో సంబంధం లేకుండా మిల్డింగ్ చార్జీలు వెంటనే చెల్లించాలని మిల్లర్లు కోరుతున్నారు. రైస్ మిల్లర్లకు రావలసిన మిల్డింగ్ చార్జీలు లేక సివిల్ సప్లై ట్రాన్స్పోర్టేషన్, డ్రై ఏజ్, చార్జీలు చెల్లించక ప్రభుత్వం రైస్ మిల్లర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా సమాచారం. ఇదిలా ఉంటే పెద్ద రైస్ మిల్లర్లు భారీ ఎత్తున కుంభకోణాలు చేస్తూ దర్జాగా తిరుగుతుండడంతో పట్టించుకోని అధికారులు చిన్న రైస్ మిల్లర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ఒత్తిడి చేస్తుండడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మిల్లర్లు తెలిపారు. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లాలో అధికారుల ఒత్తిళ్లను తట్టుకోలేక రైస్ మిల్ యజమాని స్వప్న ఆత్మహత్యకు పాల్పడిందని అన్నారు. ప్రభుత్వ విధానాలు ఇలాగే ఉంటే రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లులు మూతపడే పరిస్థితి నెలకొందని ఆయా జిల్లాల రైస్ మిల్లర్ అసోసియేషన్లు పేర్కొంటున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ చార్జీలను విడుదల చేయాలని, 25 శాతం జరిమానాలు, 12 శాతం వడ్డీలను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# ఆన్లైన్ కొనుగోళ్లలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

- నకిలీ, నాణ్యతలేని వస్తువులపై జాగ్రత్త అవసరం
- అప్రమత్తతే వినియోగదారులకు శ్రీరామరక్ష



**డి డి 9 వార్త.**

ప్రతి సంవత్సరం మార్చి 15 తేదీన ప్రపంచంలోని అన్ని దేశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరుపుకుంటారని వినియోగదారుల భూపాలపల్లి ఉమ్మడి జిల్లా సమైక్య అధ్యక్షులు మల్లయ్య తెలిపారు. మార్చి 15వ తేదీన పురస్కరించుకొని ఆయన సుదీర్ఘమైన ప్రకటన విడుదల చేశారు. వినియోగదారుల హక్కుల ఉద్యమానికి ఆద్యుడు అమెరికా దేశానికి చెందిన రాల్ఫ్ నాడార్ ఈయన న్యాయవాది, పర్యావరణ వేత్త మరియు పుస్తక రచయిత.ఈయన కృషి ఫలితంగా ప్రపంచంలోనే మొట్ట మొదటగా అమెరికా పార్లమెంటులో ఆ దేశ అధ్యక్షుడు జె.ఎఫ్ కెన్నడీ వినియోగదారుల హక్కుల రక్షణ కోసం మార్చి 15 వ తేదిన 1962 సం.లో నాలుగు హక్కులను కల్పిస్తూ చట్టం చేశాడు. తదనంతరం 150 దేశాలలో 220 సభ్యులతో 1983 మార్చి 15 నుంచి వినియోగదారుల హక్కుల రక్షణకై ప్రతి సంవత్సరం ఒక నేపథ్యాన్ని తీసుకొని చర్చిస్తుంది.1985 ఏప్రిల్ 9 వ తేదీన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ జాన్ ఎఫ్ కెన్నడీ డిక్లరేషన్ కు అనుగుణంగా 8 వినియోగదారుల హక్కులు కల్పిస్తూ అంతర్జాతీయ వినియోగదారుల ఆర్గనైజేషన్ ను ప్రారంభించింది. మనదేశంలో 1950 సం.లో మొట్టమొదటి వినియోగదారుల సంఘం సి.రాజగోపాలాచారి ఆధ్వర్యంలో చెన్నైలో స్థాపించారు. అంతర్జాతీయ వినియోగదారుల ఆర్గనైజేషన్ సూచనల మేరకు వినియోగదారుల హక్కుల రక్షణ కోసం అన్ని దేశాలలో చట్టాలు చేయబడ్డాయి. మనదేశంలో 1986 సం. డిసెంబర్ 24 న భారత పార్లమెంటులో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం ఆమోదించబడింది.అప్పటి నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 24 వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటున్నాము.వినియోగదారుల రక్షణ హక్కుల చట్టం 1986 స్థానంలో నూతనంగా 2019 నూతన వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం అమలులోకి వచ్చింది.

ప్రతి సంవత్సరం ప్రపంచ వినియోగదారుల దినోత్సవం మార్చి 15 నాడు ,జాతీయ వినియోగదారుల దినోత్సవం డిసెంబర్ 24 న జరుపుకుంటాం. ఈ సందర్భాలలో ప్రతిసారి ఒక చర్చాంశాన్ని ఎంపిక చేసుకొని సదస్సులు,సమావేశాలు,చర్చలు జరుపుట ద్వారా వినియోగదారులకు అవగాహన, చైతన్యం కల్పించుటకు అవకాశం కలుగుతోంది.

ఈ సంవత్సరం మార్చి 15 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా "సురక్షితమైన ఉత్పత్తులు నమ్మకమైన వినియోగదారులు" అని అంశాన్ని ఎంపిక చేశారు.

ప్రస్తుతం కృత్రిమ మేధా,డిజిటల్ మార్కెటింగ్,ఆన్లైన్ అమ్మకాలు కొనుగోళ్లు, ఈ కామర్స్ మొదలైన విధానాలతో వ్యాపార లావాదేవీలు కొనసాగుతున్న నేపథ్యంలో వినియోగదారులకు సురక్షితమైన ఉత్పత్తులు చేరాలంటే అనేక సవాళ్లు ఎదురౌతాయి.వస్తువులను ప్రత్యక్షంగా చూసి ఎంపిక చేసుకునే అవకాశం ఉండదు.ఆన్లైన్ లో చూసిన విధంగా కాక సరుకులు వియోగదారునికి చేరిన తర్వాత ఉండక పోవచ్చు. నేరుగా మన కంటితో చూసి నచ్చిన వాటిని ఎంపిక చేసుకున్న వాటికి ఆన్లైన్ లో చూసి ఎంపిక చేసిన వాటికి తేడా ఉండచ్చు.వినియోగదారులు ఏవైనా వస్తువులను ఆన్లైన్ లో వచ్చిన రేటింగ్ ఆధారంగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంది.అయితే రేటింగ్ ఇచ్చే వినియోగదారులు పెయిడ్ వినియోగదారులు అయితే చాలా మంది వినియోగదారులు వారు చెల్లించిన మొత్తానికి సమాన విలువ గల వస్తువులను పొందలేక పోవచ్చు.ధరల పరిమిత సమయ ఆఫర్ల ప్రకటనలు వినియోగదారులను ఆకర్షించడానికి,వినియోగదారులు తొందరపడి కొనుగోళ్లు చేయడానికి కారణం అవుతాయి.క్లియరెన్స్ సేల్స్ అని పాత స్టాకులను అమ్ముకోవడానికి ధరలు తక్కువగా ఉన్నాయని ఆశ చూపించడం జరుగుతుంది.అసలు వస్తువుల స్థానంలో నకిలీలు,నాణ్యత లేని వస్తువులు,కాల పరిమితి దాటిన వస్తువులు,లోపభూయిష్టమైన వస్తువులు వినియోగదారులకు నష్టం కలిగిస్తాయి.ముఖ్యంగా ఆహార పదార్థాలు,మందులు,వంట నూనెలు,కూరగాయలు, పాలు,పాల పదార్థాలు మొదలగునవి సురక్షితంగా ఉంటే వినియోగదారులు ఆరోగ్యంగా ఆనందంగా ఉంటారు. ఇదే సమయంలో వినియోగదారులు సరైన ధరలు చెల్లించి సక్రమమైన వస్తువులను, సేవలను పొందాలి.అవసరమైన వస్తువులను మాత్రమే కొనుగోళ్లు చేయాలి. ఆఫర్ల ఆకర్షణకు లోనై అనవసరమైన వస్తువులను కొనుగోళ్లు చేసినట్లయితే వినియోగదారులు ఆర్థిక ఇబ్బందులకు ఒత్తిళ్లకు గురవుతారు. వినియోగదారులు ఆన్లైన్ లో ఆర్డర్ చేసి తీరా వస్తువులు వచ్చిన తర్వాత క్యాన్సిల్ చేసినట్లయితే వ్యాపారికి ఒత్తిడి కలుగుతుంది.నహేతుక కారణం లేకుండా ఆర్డరు క్యాన్సిల్ చేసే సందర్భాలలో వినియోగదారులు నమ్మకం కోల్పోతారు.కావున ఈ అంశంపై మరింత విస్తృతమైన చర్చ జరగాలి.సురక్షితమైన వస్తువులు వినియోగదారులకు చేరాలి. వినియోగదారులు వ్యాపార కార్యకలాపాలలో నమ్మకం కోల్పోవద్దు. అప్రమత్తతే వినియోగదారులకు శ్రీరామరక్ష.

# 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమీక్ష

- జిల్లాలోనే ఆదర్శ మండలంగా గోవిందరావుపేటను తీర్చిదిద్దాలి
- ఇన్‌చార్జి ఎంపీడీవో ఎం. మమత




**గోవిందరావుపేట, మార్చి 14( డి డి 9 వార్త )**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అమలు చేయనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంపై గోవిందరావుపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇన్‌చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. మమత ఆధ్వర్యంలో శనివారం ఉదయం సమావేశం జరిగింది.

మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రణాళికలను మూడు ప్రతులుగా సిద్ధం చేసి సమావేశానికి హాజరయ్యారు. ముందుగా రూపొందించిన ప్రణాళిక ప్రతులను సర్పంచులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎం. మమత మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 24 శాఖల అధికారులు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలను విజయవంతంగా అమలు చేయడానికి సర్పంచులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని సూచించారు. రూపొందించిన ప్రణాళికలను వచ్చే 99 రోజులలో సమర్థవంతంగా అమలు చేసి జిల్లాలోనే గోవిందరావుపేట మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని తెలిపారు.

కార్యక్రమం ముగింపులో ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆ గ్రామసభల్లో ప్రజలకు ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో సర్పంచులు, స్థానిక తహసిల్దార్, పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ, మండల విద్యాశాఖ అధికారి, మండల వ్యవసాయ అధికారి, మెడికల్ ఆఫీసర్లు, డీఆర్డీఏ డీపీఎం స్పెషల్ ఆఫీసర్, ఏపీవో ఈజీఎస్, ఏపీఎం సర్ఫ్, ఫారెస్ట్ అధికారి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పీఆర్, ఆర్ అండ్ బి, ఎంబి ఇంట్రా, ఎలక్ట్రిసిటీ శాఖల ఏఈలు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"కార్యక్రమంలో భాగంగా..

- నర్సరీలో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని పరిశీలించిన సర్పంచ్ & ఉప సర్పంచ్..

**మణుగూరు.మార్చి14 (డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సమితి సింగారం గ్రామపంచాయతీకి సంబంధించిన నర్సరీలో మొక్కల పెంపకాన్ని పరిశీలించి అలాగే కలుపు మరియు పిచ్చి మొక్కలను తొలగించి, నర్సరీ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పై పారిశుద్ధ్య కార్మికులకు మరియు స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడమైనది.

ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతి సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు కోలపిన్ని మానస, మంగతాయారు, వజ్జా వెంకటేష్ మరియు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్కే ఇస్మాయిల్ పాషా, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గిరిజన ప్రాథమిక మోడల్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన..

**మణుగూరు. మార్చి 14 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం బి.ఎస్ గుంపు గ్రామంలోని గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ప్రైమరీ మోడల్ స్కూల్లో ఐటీడీఏ వారి సహకారంతో రూ.40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబోయే అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. అదే కార్యక్రమంలో రూ.25 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన మినీ RO ప్లాంట్‌ను కూడా ఎమ్మెల్యే పాయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లో విద్యా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో ముత్యాలరావు, ఈఈ మధుకర్, ఐటీడీఏ ఏఈ ప్రసాద్, పి మధు, జెపిఓ లక్ష్మణ్, మండల అధ్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య, గాదకేశవ రెడ్డి, తుమ్మలచెరువు సర్పంచ్ ఎట్టి నరేష్, మనబోతులగూడెం సర్పంచ్ పోడియం పవన్, చాప ముత్తయ్య, ఊస అనిల్, లంక మల్లరావు, వేముల విజయ్, కోలా శశికాంత్,తోట విష్ణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత వృత్తి సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించాలి

- ఏజెన్సీ పేరుతో రద్దయిన కల్లు గీత సొసైటీలను తక్షణమే పునరుద్ధరించాలి
- ఈ నెల 17న చలో ఇందిరా పార్క్ ధర్నాను జయప్రదం చేయండి :
- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్



**డీ డీ 9 వార్త, ములుగు :**

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17 న చలో ఇందిరా పార్క్ మహాధర్నాను జిల్లాలోని కల్లు గీత కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు కల్లు గీత కార్మికుల కు విజ్ఞప్తి చేశారు. శనివారం రోజున (14) న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ముఖ్యుల సమావేశం జిల్లా కమిటీ సభ్యులు చిక్క అశోక్ గౌడ్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో సంఘం కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఏజెన్సీ పేరుతో రద్దయిన సొసైటీలపై గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ఏజెన్సీ పేరుతో రద్దయిన కల్లు గీత సొసైటీ లను పునరుద్దరణ చేయాలని మాట్లాడడం జరిగిందన్నారు. అధికారం వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటిన కూడా ఇప్పటివరకు రద్దైన సొసైటీలపై ఏమాత్రం స్పందించకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఏజెన్సీలో కల్లు గీత వృత్తిదారులకు గుర్తింపు కార్డు లేకపోవడంతో కల్లు గీత కార్మికులకు ఎటువంటి సంక్షేమ పథకాలు నోచుకోలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తక్షణమే ఏజెన్సీ సొసైటీలను పునరుద్దరణ చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛన్ సైట్ ఓపెన్ చేసి పెన్షన్ సాంక్షన్ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న 11 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కల్లుగీత సంక్షేమానికి 5000 కోట్ల నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అన్ని సొసైటీ లకు భూమి కొనుగోలు పథకం కింద భూమికొని ఇవ్వాలని వారన్నారు. ఏరులై పారుతున్న మద్యాన్ని నియంత్రించాలని అన్నారు. ప్రతి గీత కార్మికుని కి టూ వీలర్ బైక్ ఇవ్వాలని జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ అన్నారు.సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 17న కల్లు గీత రణబేరి పేరుతో జరుగు ఇందిరా పార్క్ ధర్నాను ములుగు జిల్లాలోని అన్ని సొసైటీల నుండి ఇంటికో గౌడ్ ఊరుకో వాహనంతో పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్.జిల్లా కమిటీ సభ్యులు మునిగాల సుధాకర్ (సురేష్ )గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్. వత్సవాయి సారయ్య గౌడ్. రుద్రబోయిన మల్లేష్ గౌడ్.

తిర్రి సంపత్ గౌడ్ పైడి మల్ల రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జాకారం సర్పంచ్ నీ పరామర్శించిన కాకులమర్రి

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జాకారం సర్పంచ్ దాసరి సమతా రమేష్ ని ములుగు జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, ఎటునాగారం సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత లు శనివారం పరామర్శించారు. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలు అడిగి తెలుసుకుని ఆత్మవిశ్వాసాన్ని నింపారు. సమస్యలు అన్నమైతే తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి తాము కృషి చేస్తామని, ఎల్లవేళలా అండగా ఉంటామని లక్ష్మణ్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా జంగాలపల్లి సర్పంచ్ ముడతనపల్లి మోహన్, కాసిం దేవిపేట సర్పంచ్ అమర్ సింగ్, మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, పార్టీ జిల్లా నాయకులు ప్రదీప్ రావు తదితరులు పాల్గొన్నారు.



# అక్షింతలను భద్రాచలం కి తరలించిన గ్రామ సర్పంచ్

- వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్

**డీ డీ 9 వార్త, ములుగు :**

కాసిందేవిపేట గ్రామంలో భద్రాచలంలో జరగబోయే సీతారాముల కళ్యాణం సందర్భంగా గోటి తలంబ్రాలను సమర్పించడానికి గ్రామం నుండి భక్తులు సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్ గారి ఆధ్వర్యంలో బయలుదేరాగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి వాహనాన్ని ఏర్పాటు చేసి సాగనంపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాంద్ పాషా గారు, కొత్తపెల్లి విజేందర్ గారు, గుండాల భాస్కర్ గారు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# డా. గౌరీప్రసాద్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేసిన ప్రజాప్రతినిధులు..

- ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి.

**మణుగూరు. మార్చి 14 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం లోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రి నూతన సూపర్డెంట్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ముత్తినేని. గౌరీప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని,ప్రజలకు ఆధునిక వైద్య సౌకర్యాలు కల్పించడంలో ఎక్కడ రాజీ పడకుండా పనిచేస్తుందని పేర్కొన్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు,ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, లంక మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం రమేష్,కోలపిన్ని మానస, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు వేముల స్వరూప, ఎస్ కె. ఇస్మాయిల్, డాక్టర్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.




# సోషల్ ఫోరం డైరీ ఆవిష్కరించిన డి. ఇ. ఓ సిద్ధార్థరెడ్డి

**డీ డీ 9 వార్త, ములుగు :**

తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉండే విధంగా రూపొందించిన డైరీ మరియు టేబుల్ క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు మరియు సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం బాధ్యుల సమక్షంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. సిద్ధార్థరెడ్డి ములుగు జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం డిఇఓ మాట్లాడుతూ డైరీలో రూపొందించిన విషయాలను సోషల్ టీచర్లు ఉపయోగించుకొని అత్యుత్తమ బోధనకు కృషి చేస్తూ వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ సందర్భంగా సోషల్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు బొంతల కమలాకర్ మాట్లాడుతూ సాంఘిక శాస్త్రంలో ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాలను మెరుగు పరిచే లక్ష్యంతో విశేష పరిశోధన చేసి రూపొందించిన ఈ డైరీని సొంతం చేసుకొని జిల్లాలోని సోషల్ టీచర్లందరూ సద్వినియోగ పర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా జిల్లా కోఆర్డినేటర్లు శ్యాంసుందర్ రెడ్డి,అర్షం రాజు,సాంబయ్య సోషల్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వీరనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడల నాగేశ్వర్ రావు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మందపెల్లి కృష్ణ, జిల్లా కోశాధికారి బోడ ఏడుకొండలు, మహిళా కార్యదర్శి వీసం అన్నపూర్ణ,సోషల్ సీనియర్ ఉపాధ్యాయులు కణతాల నాగేశ్వర్ రావు, రామకృష్ణ, దామెర రాజేందర్, రవళిక,సమ్మయ్య, వెంకటేష్,వసుధా బాయి తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం మైనారిటీలు అంటే కెసిఆర్ కు అమితమైన ప్రేమ

- రామగుండం ముస్లింలకు ఉపాధి లేకుండా చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్సింగ్.
- ముస్లిం మైనారిటీలకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి.




**డిడి9వార్త / రామగుండం మర్చి 15:**
రామగుండం నియోజకవర్గం ముస్లిం మైనారిటీ కుటుంబాల కు అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా శనివారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వి హెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ నాయకులు ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలను ముస్లిం మైనారిటీ క్రిస్టియన్ హిందూ సమాజంలోని ప్రతి పేదవారిని ఆదుకోవాలని లక్ష్యంతో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి మహిళలకు, వృద్ధులకు పెన్షన్లు, రంజాన్ తోఫా, క్రిస్టియన్లకు దుస్తులు, మహిళలకు బతుకమ్మ చీరలు, దళితుల కు దళిత బంధు, రైతులకు రైతుబంధు, ప్రతి ఇంటికి మంచినీరు, సాగునీరు, వివిధ వర్గాలకు ప్రభుత్వం ద్వారా కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేశారని గుర్తు చేశారు. వారి అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షిస్తూ అమెరికాలో ఉన్నప్పుడే వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా పేదవారిని ఆదుకోవాలని సామాజిక సేవ ముస్లింలకు ఆటో డ్రైవర్లకు ఆపదలో ఉన్నవారికి విభిన్న వర్గాల పేదవారికి అత్యవసర ఆదుకుంటున్నానని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలోనే రామగుండంలోని యువతను ఉన్నతంగా చదువుకున్న వారికి ఉపాధి కల్పించేలా ఐటి టవర్ ఏర్పాటుకు అప్పటి ప్రభుత్వం ద్వారా 25 కోట్లు అనుమతి మంజూరు చేయించానని పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గంలో సేవ చేయాలనే తపనతో ఇక్కడికి వచ్చానని తనకు వస్తున్న మద్దతు ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక అనేక ఆరోపణలు ఇబ్బందులకు కూడా గురి చేశారని గుర్తు చేశారు. రామగుండం నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో పేదల ఇల్లు పోలుస్తున్నారని ఇక్కడ మక్కాన్సింగ్ ఎమ్మెల్యేగా ఉపాధి పొందుతున్న నిరుపేదల గూడు, ఇల్లు కూల్చుతున్నాడని, తను మాత్రం బూడిద తదితర అక్రమ దందాలతో కోట్లు కొల్లబడుతున్నాడని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలను వివిధ రకాలుగా బెదిరింపులకు గురి చేస్తే బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి పేరిట ఎన్టిపిసి లో సుమారు 30 ముస్లిం కుటుంబాలు రోడ్డున పడ్డాయని గోదావరిఖని చౌరస్తా ప్రాంతంలో కూడా అధిక శాతం ముస్లింలే ఉపాధి కోల్పోయారని అన్నారు. రాబోయే రోజుల్లో కేసిఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్,పార్టీ రాష్ట్ర నాయకులు ఎండీ జమీలుద్దీన్ అహ్మద్ బి ఆర్ ఎస్,పార్టీ అధికార ప్రతినిధి ఏం డి,జాహిద్ పాషా,మాజీ కోఆప్షన్ మెంబెర్ తస్నింబాను, హస్సన్ చిస్థి, అబ్దుల్, ఖాదీర్,ఏజాస్,షరీఫ్, ముజీబ్, సయ్యద్, అక్బర్, అతరోద్దీన్, పర్స స్వాతి, జీనత్, బక్కి కిషన్, బొబ్బిలి సతీష్, బూరుగు వంశీ క్రిష్ణ సాయి,బోట్లపోచం, సిగిరి రాము,కొండా సురేష్, అనిల్, పోయిల రవి,కడమండ శ్రీహరి, యుగంధర్.తదితరులు పాల్గొన్నారు..

# మణుగూరు – బయ్యారం క్రాస్ రోడ్ వరకు నూతన బీటీ రోడ్డు పనులకు శ్రీకారం

- పనులను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు. మార్చి 14 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలో ప్రజల చిరకాల వాంఛ అయిన మణుగూరు నుండి భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) మీదుగా బయ్యారం క్రాస్ రోడ్ వరకు ఉన్న ప్రధాన రహదారి పునరుద్ధరణ పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శ్రీకారం చుట్టారు. రూ.50 లక్షల వ్యయంతో చేపట్టిన ఆర్ అండ్ బి బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి.

గత కొద్ది నెలలుగా ఈ రహదారి భారీ గుంతలతో అధ్వానంగా మారి వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, పాఠశాల బస్సులు, విద్యార్థులు మరియు బీటీపీఎస్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారుల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. రోడ్డు పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో



వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి సతీష్, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, 12 టైర్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాటి భిక్షం, అబ్దుల్లా, తుపూడి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూగుర్ వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న బీసీ హాస్టల్ నూతన బిల్డింగ్ మంజూరు చేయాలి ఎస్ఎఫ్ఐ డిమాండ్

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి,ఎల్ రవి

**డీ డీ 9 వార్త, ములుగు :**
నూగుర్ వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న బీసీ హాస్టల్ నూతన బిల్డింగ్ మంజూరు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి,ఎల్ రవి డిమాండ్ చేశారు మాట్లాడుతూ బిల్డింగ్ లోపల విద్యార్థుల పైన పేచ్చులు పెచ్చులు గుడి పడుతున్నాయని గతంలో విద్యార్థుల పైన పలుమార్లు పడినాయి విద్యార్థులకు గాయాలు కూడా పలుమార్లు అయ్యాయి అధికారుల దృష్టికి చాలాసార్లు తీసుకువెళ్లాం కానీ ఇప్పటివరకు ఆ సమస్య పరిష్కరించలేదు పేద విద్యార్థులు గతంలో సుమారుగా 150 నుంచి 250 మధ్యలో విద్యార్థులు ఉండేవారు ఇప్పుడు సుమారుగా 40,50 మంది విద్యార్థులు ఉన్నారు నూతన బిల్డింగ్ మంజూరు చేస్తే మండల వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు సుమారుగా



200 నుంచి 300 మధ్య విద్యార్థులు అడ్మిషన్లు ఏ అవకాశాలు ఉన్నాయి పేద విద్యార్థుల చదువుల కోసం బీసీ హాస్టల్ కి నూతనం బిల్డింగ్ మంజూరు చేయాలి దాంతోపాటు కాంపౌండ్ వాల్ వేయించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 15:**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని టి టి ఎస్ అంతర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ క్యాంప్ టి టి ఎస్ అంతర్గాం గ్రామ సర్పంచ్ ఆంగోతి రవికుమార్ నాయక్ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ ప్రజాసేవ అంకితం అంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నేడు మెడికల్ క్యాంపు నిర్వహించి నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ రకాలైనటువంటి వైద్య సేవలను వైద్య సిబ్బంది బృందంతో ప్రారంభించడం జరిగిందన నాడు నేడు నేను ప్రజాసేవలో ఉన్నంతవరకు ప్రజల కోసం వైద్య విద్య ఆరోగ్య పేద ధనిక కులమత విభేద లేకుండా ప్రజలకు అందించడమే నా లక్ష్యం అంటూ ముందుకు వస్తున్న యువకుడు విద్యావేత్త ప్రజా ఆదరణతో ముందుకు వచ్చి ఒక గ్రామ సేవా చేయడానికి ప్రజల చేత ఓటుతో ఎన్నుకోబడినటువంటి నేను గ్రామంలో ఉన్నటువంటి యువకులు కార్మిక కర్షకులకు ఇలాంటి పనినైనా రాత్రి పగలు అనే తేడా లేకుండా కులవిభేదా లేకుండా తప్పకుండా పనిచేసే గ్రామ అభివృద్ధి ఏమంటూ జిల్లా లోని మొట్టమొదటి గ్రామంగా తీర్చిదిద్దుతానని యువకుడు విద్యావేత్త గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్ తెలిపారు.




# నిర్భయ నిధికి ములుగు జిల్లా ఎంపిక

- కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సీతక్క

**డీ డీ 9 వార్త, ములుగు :**
తెలంగాణ రాష్ట్రంలో నిర్భయ నిధి కింద మహిళలు, బాలికల కోసం, సమ్మిళిత నగరాలు కార్యక్రమంలో ములుగు జిల్లా ఎంపికయింది. ములుగు జిల్లాలో నిర్భయ నిధికి ఎంపిక చేసిన కేంద్ర మంత్రి అన్నపూర్ణ దేవిని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఢిల్లీలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు, బాలికల భద్రత, రాకపోకల సౌకర్యం, నిగావ్యవస్థలు మెరుగుపడతాయని అలాగే క్రెచ్ వర్కర్లు హెల్పర్ల వేతనాలు కూడా పెంచాలని కేంద్ర మంత్రిని సీతక్క కోరారు.



# ప్రత్యేక నిపుణులతో ప్రజలకు ఉచిత వైద్య సేవలు

**వాజేడు మార్చి 14 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధి లోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ సోమవారం రోజున ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారు.

ఈ మెగా వైద్య శిబిరంలో స్త్రీ రోగ నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, సాధారణ వైద్య నిపుణులు పాల్గొని రోగులను పరీక్షించి అవసరమైన సలహాలు, చికిత్సలు అందించనున్నారు.



పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని టేకులగూడెం, చంద్రుపట్ల, కృష్ణాపురం, పేరూరు, అయ్యవారిపేట, ధర్మవరం, చింతూరు, చెరుకూరు గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి కోరారు.

# పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఊరట

- పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో పేదలకు మెరుగైన వైద్యసేవలు..
- ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీలో రాష్ట్రంలో పెద్దపల్లి ప్రత్యేక స్థానం
- ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి..
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 15:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో శనివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 238 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు ₹75,88,000/ లక్షల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేసిన అనంతరం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

మాట్లాడుతూ..పేద ప్రజల వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఊరట కలుగుతుందని అన్నారు. పేదలు కడుపునిండా భోజనం చెయ్యాలనే సదుద్దేశంతో స్వర్గీయ ఎన్టీఆర్ 2 రూపాయలకే రేషన్ బియ్యం పంపిణీ పథకం ప్రవేశపెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధనికులతో సమానంగా పేదలు సన్న బియ్యంతో భోజనం చెయ్యాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల పైచిలుకు అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని అన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతోందని అన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే సేవల విషయంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన వైద్య సేవలు చేయడం జరుగుతుంది. నవజాతి శిశు కేంద్రం ద్వారా పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు. అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచారని, అడిగినవారికి కాదనకుండా రేషన్ కార్డులను అందించారని, రైతులకు రుణమాఫీతో పాటు సన్న వడ్లకు బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలందరికీ సన్నబియ్యాన్ని అందించి అండగా నిలుస్తున్నారని సూచించారు.రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం కోట్లాది రూపాయలతో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని నియోజకవర్గంలో బస్సు డిపోను ఏర్పాటు జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు నుగ్గిళ్ల మల్లయ్య, బిరుదు రాధాకృష్ణ మరియు మార్కెట్ చైర్మన్లు, పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జనసేన పార్టీ 14 వ వార్షికోత్సవం...

- పేదల పక్షాన పోరాడేది జనసేన..
- జనసేన సభ్యత్వంతో బీమా సౌకర్యం..
- పేదలకు 5 లక్షల వరకు రక్షణ..
- వార్షికోత్సవం సందర్భంగా జండా ఎగరవేసిన డాక్టర్ జయసింహ..

**మార్చ్ 14 డిడి 9 వార్త వెంకటాపురం.**

జనసేన పార్టీ 14వ వార్షికోత్సవ సందర్భంగా వెంకటాపురం మండలం కేంద్రంలోని డాక్టర్ జయసింహ వైద్యశాల ఆవరణలో ఘనంగా వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా డాక్టర్ సింహ జనసేన జెండా ఆవిష్కరణ చేసి ఈ విధంగా మాట్లాడుతూ.. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం జనసేన పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని, రాబోయే కాలంలో తెలంగాణలో కూడా పార్టీ మరింతగా బలపడుతుందని, పార్టీ సభ్యత్వం ద్వారా సహజమరణాల కోసం రూ.1 లక్ష, అనుకోకుండా జరిగే ప్రమాదాలకు రూ.5 లక్షల వరకు భీమ సౌకర్యం కల్పిస్తుందని ఆయన అన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం పార్టీ కార్యకర్తలకు కొన్ని ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, పవన్ కళ్యాణ్ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో సాయి మేస్ రంజిత్, వెంకట్రావు, తన్నీరు శ్రీనివాసరావు, ఎడ్ల సంపత్, జి. రాజేష్, బేతంచెర్ల బ్రదర్స్, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు చీరలు, లుంగీ పంచలు పంపిణీ

**డిడి9వార్త / రామగుండం మర్చి 15:**

51 డివిజన్ స్వతంత్రచౌక్ లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మరియు మనాలి ఠాగూర్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్మికులకు చీరలు మరియు కార్మికులకు లుంగీ పంచలో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య పాల్గొని కేకును కట్ చేసి అనంతరం వారు చేతుల మీదుగా మున్సిపల్ కార్పొరేషన్ కార్మికురాళ్లకు చీరలు మరియు స్వీట్లు కార్మికులకు లుంగీ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు బులియన్ మార్చంట్ అధ్యక్షులు గుగ్గిల రవీందర్, సునీల్ జాదవ్, ప్రసాద్ ,తో పాటు డివిజన్ కాంగ్రెస్ నాయకులు వై సతీష్, జి అశోక్, కే సతీష్, సి హెచ్,సత్యం జి,బాబు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తీవ్ర మనోవేదనకు గురవుతున్న రిటైర్డ్ ఉద్యోగులు

- పిఆర్ పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు

**బోనకల్,మార్చి14,(డీడీ9 వార్త):**

నాగులవంచలో జరిగిన పిఆర్ పిఎ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వైవీ మాట్లాడుతూ 2024 మార్చి తర్వాత రిటైరైన ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేయాలని, ప్రతినెలా 700 కోట్ల రూపాయలు మంజూరు చేయటం సమస్యకు పరిష్కారం కాదని, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ( పెన్షనర్స్ కు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి, ఆర్థిక సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం



వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ , గ్రాట్యువిటీ, కమ్యుటేషన్ , జిఐఎస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని వై వి తెలియజేశారు.తక్షణమే ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేసి , పెన్షనర్స్ పడుతున్న ఆర్థిక బాధల నుంచి వెంటనే విముక్తి చెందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు వైవి, ఎస్ మధుసూదన్ రెడ్డి , జి చంద్రశేఖర్ , నంజాల పుల్లయ్య, అంబటి శాంతయ్య, డి .శివ నారాయణ రెడ్డి ఏం. బాబురావు, తాత రాఘవయ్య తదితరు





# అశ్వారావుపేట మండలంలో విస్తృత పర్యటన చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వారావుపేట:మార్చ్ 14(డిడి 9వార్త)**

అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం అశ్వారావుపేట మండలంలోని పలు గ్రామపంచాయతీలలో పర్యటించారు ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు మొదటగా రెడ్డిగూడెం గ్రామపంచాయతీలో నివసిస్తున్న కొండరెడ్డి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఆసుపాక, కన్నాయిగూడెం పంచాయతీల పరిధిలోని చెన్నాపురం గ్రామాలలో ఇటీవల నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు పేద ప్రజలకు గృహసౌకర్యం కల్పించడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు అదే విధంగా నారాయణపురం, కోయరంగాపురం, గుమ్మడవల్లి, బచ్చువారిగూడెం, తిరుమలకుంట, మామిళ్లవారిగూడెం, ఊట్లపల్లి గ్రామపంచాయతీలలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నిర్మించబోయే సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు కన్నాపురం గ్రామం నందు నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ పనులను పరిశీలించారు

వినాయకపురం గ్రామంలో చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ పరిసరాలలో నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభిన అనంతరం భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన తరువాత ఆలయ ప్రాంగణంలో మండల అధికారులతో మండల అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు త్వరలో జరగనున్న చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఇదే సందర్భంలో మండల వ్యాప్తంగా జరుగుతున్న పలు శుభకార్యాలలో పాల్గొని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, అశ్వరావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఎమ్మార్వో రామకృష్ణ, ఎంపీడీవో అప్పారావు, ఎంపీఓ రామకొండారెడ్డి, హౌసింగ్ ఏఈ మాధవన్, పంచాయతీరాజ్ ఏఈ అస్మిత, విద్యుత్ శాఖ ఏడి వెంకటరత్నం, పలుశాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో పదో తరగతి పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**డిడి9వార్త(మార్చి14):::**

రంగారెడ్డి జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా సాగేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం పరీక్షల మొదటి రోజు గచ్చిబౌలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలించి,విధులు నిర్వర్తిస్తున్న అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు నిర్వహించాలని ఆయన సూచించారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, తరగతి గదుల్లో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఎలాంటి చిన్న తప్పిదానికీ



అవకాశం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో వసతులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు.

# గ్యాస్ మంటలు

- **నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..**
- **గ్యాస్ ఏజెన్సీలకు ఎమ్మార్వో హెచ్చరిక..**
- **గ్యాస్ కొరత వదంతులను నమ్మొద్దు..**

**మార్చ్ 14 డిడి 9వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం పరిధిలోని గ్యాస్ ఏజెన్సీలు లకు మండల తాసిల్దార్ మరియు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ పత్రిక ప్రకటన ద్వారా హెచ్చరిక జారీ చేశారు. గత కొన్ని రోజులుగా అంతర్జాతీయ ఉద్రిక్తల షాకుతో ఎల్పిజి గ్యాస్ కొరత ఏర్పడుతుందని వస్తున్న వదంతులను ప్రజలందరూ నమ్మవద్దని, మండలంలో తగినంత గ్యాస్ విలువలు అందుబాటులో ఉన్నాయని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ నిషేధం అని, గృహ అవసరాల కోసం సబ్సిడీపై ఇచ్చే ఎరుపు రంగు సిలిండర్లను హోటల్లు, టీ స్టాల్సు, క్యాటరింగ్ మరియు ఇతర వాణిజ్య అవసరాలకు వాడడం నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం నేరం అని ఆయన తెలియజేశారు. వ్యాపార సంస్థలు తప్పనిసరిగా నీలిరంగు సిలిండర్లనే వినియోగించాలని ఆయన తెలిపారు. ఇందుకుగాను రెవెన్యూ, పోలీస్ మరియు పౌరసరఫరాల శాఖ అధికారులు మండలంలోని గ్రామాల్లో హోటల్లు, వ్యాపార సంస్థల్లో నిరంతరం అకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. నిబంధన ఉల్లంఘిస్తే సిలిండర్లను సీజ్ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం అని, అవసరమైతే సదరు వ్యాపార సంస్థలు ట్రేడ్ లైసెన్స్లను రద్దు చేసి సంబంధిత శాఖకు



సిఫార్సు చేయడం జరుగుతుంది అని, కావున మండలంలోని వినియోగదారులు ఎక్కడైనా గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ నిల్వలు గమనిస్తే వెంటనే తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగలరు ఆనీ ఆయన తెలిపారు.



# జి డి కే 11ఇంక్లైన్ గని లో మహిళా దినోత్సవం.

**డిడి9వార్త / రామగుండం మర్చి 15:**

ఈరోజు జీడీకే 11 ఇంక్లైన్ గని లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా గని ఏజెంట్ చిల్క శ్రీనివాస్ మరియు గని మేనేజర్ బి మల్లేశం మాట్లాడుతూ.... మహిళా దినోత్సవం సందర్భంగా సింగరేణి కాలిరీస్ కంపెనీ లో జీడీకే 11 ఇంక్లైన్ నుండి అల్లం నవ్యశ్రీ ఏంజి టి,మైనింగ్ కలకత్తలో కిషన్ రెడ్డి సెంట్రల్ కోల్ మినిస్టర్ చే నారీశక్తి అవార్డు పొందడం ఎంతో గర్వకారణం అని ఇది గని లో పనిచేసే అందరు మహిళా ఉద్యోగుల విజయమని తెలియచేసారు.

ఇదే స్ఫూర్తితో మహిళా ఉద్యోగులు అందరు కంపెనీకి నిర్దేశించిన లక్ష్యాలను రక్షాణతో సాధించడంలో పలుపంచుకోవాలని తెలియచేసారు. ఈకార్యక్రమంలో గని మేనేజర్ బి,మల్లేశం , సేఫ్టీ ఆఫీసర్ ఏం . మల్లేష్,డి,రాకేష్ పిట్ ఇంజనీర్, నాయిని శంకర్ పిట్ సెక్రటరీ, ఏం,నారాయణ డి వై,ఎస్ ఎస్ ఓ , జి,రవీందర్ సంక్షేమ అధికారి పాల్గొన్నారు.

# పంటలకు పొంచి ఉన్న ప్రమాదం

- **రైతులు అప్రమత్తంగా ఉండాలి**
- **వ్యవసాయ శాఖ అధికారి నవీన్**

**మార్చి 14 డిడి 9 వార్త**
**వెంకటాపురం.**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్రంలో మార్చి 1620 తేదీల మధ్యలో చాలా జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు,బలమైన ఉరుములు,మెరుపులు,పిడుగులు,ఈదురుగాలులతో వడగళ్ల వానలు పడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని శనివారం వ్యవసాయ శాఖ అధికారి నవీన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.తుఫాను గరిష్ట తీవ్రత మార్చి 1819 తేదీలలో ఉండబోతుందని,దీని కారణంగా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.రైతులు తమ పంటలను వర్షాలు,ఈదురుగాలులు,వడగళ్ల వర్షాలు నుండి రక్షించుకోవడానికి గోడౌన్,కోల్డ్, స్టోరేజ్ యూనిట్స్ లో భద్రపరచుకోవాలని సూచించారు.వర్షం కురిసే సమయంలో పిడుగులు అధికంగా ఉంటాయి,కావున వర్షం కురిసే సమయంలో ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని, వర్షాలతో పాటు ఈదురుగాలులు ఉంటాయి కాబట్టి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు.





## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. ఎమ్మెల్యే తెల్లం..

**మార్చ్ 14 డిడి 9వార్త వెంకటాపురం.**

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మిషాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామా లకు చెందిన 31 మంది లబ్ధి దారులకు 310,3596 రూ విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. పేదింటి ఆడపడుచుల తల్లిదండ్రులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఉపయోగకరంగా ఉందన్నారు.గ్రామాల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందే విధంగా సర్పంచ్ లు కృషి చేయాలన్నారు.పుష్కర ఘాట్ నిర్మాణానికి గ్రామాల్లో అంతర్గత రహదారి నిర్మాణాలకు నిధులు మంజూరు చేశామన్నారు. అర్హత కలిగిన అందరికీ గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ అందే విధంగా సర్పంచ్ లు,వార్డుసభ్యులు కృషి చేయాలని సూచించారు. రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు మండలానికి అధికంగా ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, వెంకటాపురం సర్పంచ్ తాటి సరస్వతి, ఆలుబాక సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి,స్థానిక తహసిల్దార్ వేణుగోపాల్,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మల్లయ్య,విష్ణు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన తాటి వెంకటేశ్వర్లు

**అశ్వరావుపేట:మార్చి14 (డిడి 9 వార్త)**

దమ్మపేట మండలం గండుగుల పల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైన విద్యార్థులను శనివారం బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పరామర్శించి విద్యార్థుల ఆరోగ్య వివరాలను అక్కడ ఉన్న వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనశాలను పరిశీలించి విద్యార్థులకు అందజేసే నిత్యవసర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి వారిని మీ కన్నబిడ్డ లాగా చూసుకోవాలని వార్డెన్ కు, మిడ్ డే మీల్స్ వర్కర్లకు సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 90 పాఠశాలలో గత కొద్ది నెలలుగా 127 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం వందలాది మంది పైగా విద్యార్థులు అస్వస్థతకు గురికావడం, సంక్షేమ హాస్టళ్ల అధ్వాన పరిస్థితికి అద్దం పడుతుందని విమర్శించారు. అలానే మన అశ్వారావుపేట నియోజకవర్గంలో కూడా దాదాపు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు, వారి ప్రాణాలు అంటే ఈ ప్రభుత్వానికి లెక్క లేకుండా పోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు మొదలైన వారు పాల్గొన్నారు.

## ఆదివాసీలతో మమేకంగా మడేపూర్ణి సేవలు..!!

- **త్రివేణీ -రాజేశ్ వివాహమహోత్సవానికి హాజరు,,**
- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోపర్యటన,**
- **బండారిగూడెం శ్రీరంగాపురం గ్రామంలో ఆదివాసిలనుకలిసె**
- **తోలంసుగుణ-సార య్య ఇంట్లోశుభకార్యానికి,,,**
- **రాజేష్- త్రివేణి వివాహం ఘనంగా జరిగె,,,**



**ఏటూరునాగారంక్రైం**
**డిడి9వార్త మార్చి 14**

ములుగు జిల్లాలోని పలు ఏజెన్సీ మండలాల్లో కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ పర్యటించెను ముఖ్యఅతిథిగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించి వివాహ జీవితంలో అడుగు పెడుతున్న నవ దంపతులకు శుభాకాంక్షలు ఆశీర్వచ నాలను తెలిపెను వీరు ఇరువురు మంచి విద్యావంతులుగా సమాజంలో గొప్ప స్థాయిలో ఉండి విజ్ఞాన వంతులుగా ఎదగాలని దీవించెను వారి తల్లిదండ్రుల చేత తీర్చిదిద్దబడి నేడు సమాజంలో గౌరవ స్థానంలో ఉండాలన్నారు వారి వైవాహిక జీవితంలో అన్యోన్య దాంపత్యం జీవితంలో ముందుకు కొనసాగాలని మనసారా ఆశీర్వదించారు కొత్తగూడెం కరకగూడెం మండలాల్లో పర్యటించారు గిరిజనుల ఇండ్లలో జరిగెపనులకు సూచనలు సలహాలు చూసించారు హారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా కొనియాడుతూ విద్యావంతులుగా వారి పిల్లలను తీర్చిదిద్దాలన్నారు ఎంతో కృషి చేసినందుకు మంచి జీవితాన్ని సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని కోరారు మంచిగ జీవించే యోగ్యతను కల్పించినందుకు అభినందించారు ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళలు కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించినారు వీరితోపాటు ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి కూడా పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు వైవాహిక జీవితంలో సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలని సామాజిక సేవలో ముందుకు కొనసాగే విధంగా దంపతులు కృషి చేయాలని ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ కోరినారు



## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై శిక్షణ

**మార్చి 14: డిడి 9 వార్త**
**వెంకటాపురం.**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని 18 గ్రామ పంచాయితీల సర్పంచ్‌లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక శిక్షణ కార్యక్రమం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి 24 శాఖల మండల స్థాయి అధికారులు హాజరై ప్రభుత్వ ప్రధాన పథకాల గురించి వివరించారు.తదుపరి 90 రోజులలో తమ తమ శాఖల ద్వారా అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికలు,కార్యక్రమాలను అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చురుకుగా పాల్గొని,తమ తమ గ్రామాల సమస్యలు,అవసరాలను వెల్లడించారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని స్థానిక ఎంపీడీవో జిమ్మిలాల్ తెలిపారు.

## భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన 'టాస్క్' శిక్షణ

- **విద్యార్థులకు నైపుణ్యాలే ఉపాధి మార్గాలు: ప్రిన్సిపాల్ డా. కె. జాన్ మిల్టన్**



**భద్రాచలం, మార్చి 14 (డిడి9 వార్త)**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం నిర్వహించిన మూడు రోజుల "వర్బల్ అబిలిటీ మరియు సాఫ్ట్ స్కిల్స్" శిక్షణ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (TSKC) మరియు టాస్క్ (TASK) సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 12 నుంచి 14 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాంది ఫౌండేషన్‌కు చెందిన ప్రముఖ ట్రైనర్ శ్రీ థామస్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి, విద్యార్థులకు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వర్బల్ అబిలిటీ, వ్యక్తిత్వ వికాసం (Personality Development), టీమ్ వర్క్ మరియు ఇంటర్వ్యూలలో రాణించేందుకు అవసరమైన మెలకువలను వివరించారు.

**నైపుణ్యంతోనే ఉన్నత భవిష్యత్తు**

ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. జాన్ మిల్టన్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం అకడమిక్ చదువులకే పరిమితం కాకుండా, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే ఉపాధి అవకాశాలు సులభంగా లభిస్తాయని పేర్కొన్నారు. కళాశాల తరపున విద్యార్థుల భవిష్యత్తు కోసం మరిన్ని శిక్షణ తరగతులు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

**విజయవంతంగా నిర్వహణ:**

టీఎస్కేసీ కోఆర్డినేటర్ డా. ఎన్. నాగ సమీర ఈ శిక్షణ కార్యక్రమాన్ని సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హవీల, అకడమిక్ కోఆర్డినేటర్ హిమజ, సీఓఈ డా. ఎ. శ్రీను, టీఎస్కేసీ మెంటర్ శరణ్య, వివిధ విభాగాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ ముగిసిన అనంతరం విద్యార్థులకు నైపుణ్య పత్రాలను అందజేశారు.

# ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ

**భద్రాచలం మార్చి 14 డిడి9 వార్త**

రంజాన్ పండుగ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని భద్రాచలంలోని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో శనివారం నాడు స్థానిక సుభాష్ నగర్ కాలనీలో పేద ముస్లిం మహిళల కు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

పండుగ పూట నిరుపేద కుటుంబా ల్లో ఆనందం నింపాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహ కులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజర్ ఎస్కే ఉస్మాన్, బాబాజీ , మరియు మస్జిద్ఏజమాన్ ధర్మకర్త మొహమ్మద్ ఇలాహి బక్ష్




ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళల కు దుస్తులను అందజేశారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు పండుగ విశిష్టత గురించి మాట్లాడు తూ రంజాన్ అంటేనే ఈవి (దానం) మన చుట్టూ ఉన్న వారు సంతోషంగా ఉన్నప్పుడే పండుగకు పరిపూర్ణత లభి స్తుందని. పేద ముస్లిం సోదరీమణులు పండుగను సగర్వంగా జరుపుకోవాల నే ఉద్దేశంతో ప్రతి ఏటా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్స రం కూడా భద్రాచలంలోని ముస్లిం మైనారిటీ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం చాలా సం తోషకరంగా ఉందని

భద్రాచలంలోని ఎంపీ కాలనీ బిలాల్ మజీద్ నందు. కెసిఆర్ కాలనీ. భూపతిరావు కాలని. జగదీష్ కాలనీ లోని ముస్లిం మైనార్టీ మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగిందని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ఆ ర్గనై జర్ ఎస్కే ఉస్మాన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలివుల్ల . జావీద్. సలీం, ఖాసీం, ఇబ్రహీం, అష్రుద్దీన్. తదితరులు పాల్గొని పంపిణీలో సహక రించారు. తమకు పండుగ కానుకగా కొత్త బట్టలు అందజేసినందుకు కాలనీ వాసులు అసోసియేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

---

# రామగుండం ఏరియా -1 లో క్వార్టర్ కౌన్సిలింగ్

**డిడి9వార్త / రామగుండం మర్చి 15:**

రామగుండం రీజియన్ లో విధులు నిర్వహిస్తున్న మంత్లీ రేటెడ్ ఉద్యోగుల కు క్వార్టర్ కౌన్సిలింగ్ ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు నిర్వహించారు.ఇ కౌన్సిలింగ్ కు క్వార్టర్ అలాట్ మెంట్ కమిటి ప్రతి నిధులుగా అర్.జి.1 ఏరియా పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి హాజరు అయ్యారు.ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ మంత్లీ రేటెడ్ ఉద్యోగులకు క్వార్టర్ బె టర్మెంట్ మరియు ఫ్రెష్ అలట్ మెంట్ కొరకు కౌన్సిలింగ్ నిర్వహించారు. క్వార్టర్ లను అర్హత మరియు గ్రేడ్, పదవిని బట్టి పరదర్శకంగా క్వార్టర్ లను ఇవ్వటం జరిగింది. ఈ క్వార్టర్



కౌన్సిలింగ్ లో ఐ.బి కాలని, శారదాన గర్, బస్టాండ్ కాలని, జియం ఆఫీస్ కాలని గంగానగర్, జవహర్ నగర్, పవర్ హౌజ్ కాలని, తిలక్ నగర్ లలో లోని సి టైప్, యస్.సి2, బి. సి హెచ్ టైప్,డి, టి2, ఎండి, ఎస్టీ2 టైప్ క్వార్ట ర్, లకు కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది. ఇట్టి క్వార్టర్ కౌన్సిలింగ్ లో (ఎన్.సి.డబ్ల్యూ.ఏ) మంత్లీ రేటెడ్ ఉద్యోగులకు ఏ 1 to హెచ్,గ్రేడ్ వారికి మొత్తం 318 క్వార్టర్ లకు గాను 36 మంది దరఖాస్తు చేసుకోగ ఇందులో 4 ఉద్యోగులకు అలాట్ మెంట్ చేయడం జరిగింది.(ఎన్.సి.డబ్ల్యూ.ఏ) మంత్లీ రేటెడ్ ఉద్యోగులకు సి గ్రేడ్ ఆపైన గ్రేడ్ వారికి 46 చేంజ్ ఆఫ్ క్వార్టర్ లకు గాను 76 మంది అప్లై చేసుకోవటం జరిగింది. 21 మందికి క్వార్టర్ అలాట్ మెంట్ చేయడం జరిగింది. ఇట్టి క్వార్ట ర్ కౌన్సిలింగ్ ను పూర్తి పారదర్శకంగా అధికారుల సమక్షంలో నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఫిరోజ్ ఖాన్, సంక్షే మాదికారులు, రవీందర్, ఆఫీస్ పిఓపి దేవాచారి క్వార్టర్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, మరియు సెక్యూ రిటీ సిబ్బంది పాల్గొన్నారు.

---

# గృహ అవసరాల గ్యాస్ సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు

- **హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్ లో ప్రత్యేక తనిఖీలు**
- **వైరా ఏసిపి సాదుల సారంగపాణి**



**బోనకల్,మార్చి14,(డీడీ9 వార్త):**

గృహ అవసరాలకు వినియో గించే వంట గ్యాస్ సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వినియో గిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఏసీపీ సారంగపాణి పత్రిక ప్రకటనలో పేర్కొ న్నారు, శనివారం వైరా ఏసిపి కార్యాల యంలో గ్యాస్ సరఫరా, వినియోగం పై స్పందిస్తూ గృహ అవసరాలకు వినియో గించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు కొరత లేదన్నారు,అమెరికాఇరాన్ కు జరుగు తున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో చమురు, గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని,ప్రజలు ఆందోళన చెం దవద్దని ఆయన భరోసా కల్పించారు. గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్లు కేవలం ఇంటి అవసరాలకు మాత్రమే ఉపయోగించాలన్నారు,వాణిజ్య అవస రాలకు గృహ సిలిండర్లను ఉపయోగిం చడం చట్ట విరుద్ధం అన్నారు.

గృహ సిలిండర్లను వాణిజ్య విని యోగానికి మళ్లించడం అత్యావశ్యక వస్తువుల చట్టం మరియు సంబంధిత నియంత్రణ ఆదేశాల ప్రకారం నేరం అవుతుందన్నారు.ఇటువంటి అక్రమ వినియోగం, నిల్వ, రవాణా లేదా విక్రయం చేసిన వారిపై సిలిండర్లు స్వాధీనం చేసుకోవడం, క్రిమినల్ కేసులు నమోదు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.వైరా డివిజన్ పరిధిలో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్, రోడ్డు పక్కన ఉన్న ఆహార దుకాణాలు మరియు ఇతర వ్యాపార సంస్థలపై ప్రత్యేక తనిఖీలు ని ర్వహించనున్నట్లు తెలిపారు. అందువ ల్ల అన్ని వ్యాపార సంస్థలు అధికారికం గా అనుమతించిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్లనే వినియోగించాలన్నారు ప్రజలు కూడా గృహ సిలిండర్లను అక్ర మంగా వాణిజ్య అవసరాలకు ఉపయో గిస్తున్నట్లు గమనించినట్లయితే, సమీప పోలీస్ స్టేషన్ లేదా సంబంధిత అధికా రులకు సమాచారం అందించాలని కోరారు.చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

---

# మణుగూరు గురుకుల పాఠశాల లో ఫుడ్ పాయిజన్ ఘటన...

# ఇద్దరు సస్పెన్షన్..

- **ఆహార నాణ్యతపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం.**




**మణుగూరు. మార్చి 14**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని బిసి బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటన పై జిల్లా కలెక్టర్ అంకిత్ కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనకు బాధ్యులుగా భావిస్తూ డిప్యూటీ వార్డెన్, మరియు హెడ్మాస్టర్ ను సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. గత ఆదివారం రాత్రి హాస్టల్ లో భోజనం చేసిన అనంతరం విద్యార్థి నులుతీవ్ర అస్వస్థతకు గురై,వాంతులు విరేచనాలతో ఇబ్బంది పడగా వెంటనే వారిని మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. మొత్తం 24 మంది విద్యా ర్థినులు ఫుడ్ పాయిజనింగ్ కు గురైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు కారణం హాస్టల్ లో తయారు చేసిన కలుషిత ఆహారమేనని ప్రాథమికంగా తేలింది. కనీస ఆహార నియమాలు పా టించకపోవడం,నాణ్యమైన ఆహారం అందించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని అధికారులు పేర్కొన్నారు.



ఈ ఘటనపై భద్రాద్రి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా రు.నిర్లక్ష్యం వహించిన హాస్టల్ డిప్యూటీ వార్డెన్,హెడ్మాస్టర్లను సస్పెండ్ చేశారు. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్ లలో విద్యార్థులకు పరిశుభ్రమైన,నాణ్యమైన ఆహారం అందించాల్సిన బాధ్యత అధికా రులపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని హాస్టల్ లలో కట్టుదిట్ట మైన పర్యవేక్షణ నిర్వహించాలని కలెక్ట ర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.



## జనగామగానుగుపహడ్ వంతెన పనులు ప్రారంభించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు యాసారపు కరుణాకర్

**జనగామ మార్చ్ 14 ( డిడి9) వార్త**

జనగామ హుస్నాబాద్ మార్గం లో గానుగుపహడ్ వద్ద వంతెన నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతం లో బ్రిడ్జి ల సాధన సమితి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడిన సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ గానుగుపహడ్ చిటకోడూర్ బ్రిడ్జి లు నిర్మించాలని గత రెండు సంవత్సరాలకు పైగా విడతల వారీగా చేసిన పోరాటాలకు దిగి వచ్చిన ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న నిధులు మంజూరు చేయడం తో గానుగుపహడ్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కావడం జరిగినది అని అన్నారు మరియు చిటకోడూర్ వంతెన కోసం నిధులు మంజూరు చేసి టెండర్ లు పిలిచి పనులు ప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమాలకు సహకరించిన ప్రజలకు,ఉద్యమ కారులకు,అన్ని రాజకీయ పార్టీల నాయకులకు,ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి, జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఏ ఎం సి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ,పాత్రికేయులకు,అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి ఇరుగు సిద్దులు మాట్లాడుతూ జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీ లో మూడు సందర్భాలలో మాట్లాడి అందరూ మంత్రులకు సమస్యను వివరించి జైలు కు పోయిన ఉద్యమకారులను పరామర్శించారు అని అన్నారు. ఉద్యమకారుల ను సన్మానించిన గానుగుపహాడ్ సర్పంచ్ శానబోయిన అనూష మహిపాల్ మాట్లాడుతూ బ్రిడ్జి ల నిర్మాణం కోసం కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేసిన ఉద్యమ కారుల మీద పెట్టిన కేసు ల ను తీయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనగామ జనగామ జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ ఉద్యమకారులు విడతల వారీగా చేసిన పోరాటాల ఫలితంగా నిధులు మంజూరు అయినాయి అని చిన్న చిన్న పనులకు కూడా ప్రజలు రోడ్డు ఎక్కి నిరసన లు,రిలే నిరాహారదీక్షలు చేయడం,జైలు కు పోయే పరకు నిధులు మంజూరు కాకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వాలు ఉన్నదే ప్రజల కు సేవ చేయడం కోసమే అని గుర్తు చేశారు.సాధన సమితి .ఈ కార్యక్రమం లో బాల్నే ఉమాపతి గౌడ్, మరబోయిన రాజు,ఉప సర్పంచ్ కొర్ర శంకర్ నాయక్, సుధాకర్ రెడ్డి,జిఎంపీఎస్ జనగామ జిల్లా కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు యాదవ్,దడిగే సందీప్, గంధమల్ల సదానందం,కర్రే కమలాకర్, గొంగళ్ల కుమార్, మాల్గ మహేందర్,గడ్డం హరీష్,జోగు శివ తదితరులు పాల్గొన్నారు.

## బయక్కపేట చక్కెర తొగు ప్రాజెక్టు పైపట్టింపేది,,,?!!

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త మార్చి 14**

బయక్కపేటసమీపంలోని చక్కెరతొగు ప్రాజెక్టుపై పట్టింపేది,,? అని రైతులు ఆరోపిస్తున్నారు ఏ గ్రామంలొ సాగునీటి చెరువులు,, కుంటలు,,ప్రాజెక్టులు మరమ్మత్తులు ఉన్నట్లయితె వెంటనె చేపట్టాలని నిర్లక్షం చేయవద్దని ప్రభుత్వం పదె పదె ఆదేశించింది అయినప్పటికి సాగునీటి అధికారులు ఆ ప్రాజెక్టుపనులను పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు గత ఏడాది కూడాప్రభుత్వం దృస్టుకి చక్కెర తొగు పనులవిషయం పోయింది కాని అధికారులు పాతకాలువ పనులను చేపిస్తామని రైతులతొ అన్నారు కాని ఈపనులు చేస్తెనీల్లు రావని చెప్పడంతొ పనులను నిలిపివేశారు ఈప్రాజొక్టుపనులనులను ఓ కొలిక్కితేవడంలొ అధికారులు విపలం అవుతున్నారని రైతులు అంటున్నారు ఈప్రాజెక్టుపనులు పనులు ఇప్పుడుకాక పోతె ఇంకెప్పుడు అవుతాయని ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా వేసవికాలంలొనె బయక్కపేట చక్కెరతొగు ప్రాజెక్టు పనులు చేస్తెబాగ్గదని ఆయకట్టు రైతులుకోరుతున్నారు.





# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరతలేదు

- **ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు..**
- **హాస్టల్స్, హాస్పిటల్స్ లో ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం..**
- **జిల్లాలో సరిపడా నిల్వలు..**
- **యధావిధిగానే సరఫరా జరుగుతుంది.**
- **సిలిండర్లను బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు..**
- **పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీగా వ్యవహరిస్తాం- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి.**
- **జిల్లాలో గ్యాస్ సరఫరా పై సమీక్షించేందుకు డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు..**
- **జిల్లా కలెక్టర్ చైర్మన్, డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12 మంది సభ్యులతో కమిటీ..**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**డిడి9వార్త(మార్చి14):::**

తజిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి అన్నారు.శనివారం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సరూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో జిల్లాలో గ్యాస్ సరఫరాపై పోలీసు సివిల్ సప్లై, రవాణా,విద్య ఆరోగ్య శాఖ తోపాటు ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థితులను అధికారులతో అడిగి తెలుసుకొని దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లకు సంబంధించి జిల్లాలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు గురుకులాలు పాఠశాలల్లో గ్యాస్ సరఫరా లో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి హాస్టలు పాఠశాల గురుకులాలను సందర్శించిపరిస్థితి నితెలుసుకోవాలన్నారు.అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్లో అవసరమయ్యే గ్యాస్ కు సంబంధించి వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలన్నారు. ఆస్పత్రుల్లో గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.వైద్య శాఖ అధికారులు ప్రత్యేకంగా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా గ్యాస్ సిలిండర్ల ను కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. పోలీసులు రవాణా శాఖ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్లో విక్రయించకుండా పోలీస్ అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర పౌరసరఫరాలు సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12 మంది అధికారులతో కలిసి డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, డీఈవో, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్,ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్టీ డెవలప్మెంట్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఆఫీసర్ డిస్టిక్, డిఎం అండ్ హెచ్ ఓ, సేల్స్ మేనేజర్ హెచ్పీసీఎల్ బిపిసిఎల్ ఎల్పిజి డీలర్స్ సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.ఎప్పటికప్పుడు మానిటరింగ్ కమిటీ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పర్యవేక్షణ జరుపుతుందన్నారు. జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ గా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.గ్యాస్ సరఫరా పై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు

యధావిధిగా విధిగా ఎప్పటిలాగానే గ్యాస్ సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు.

అనంతరం సరూర్నగర్ లోని ఐశ్వర్య గ్యాస్ ఏజెన్సీ మరియు వనస్థలిపురంలోని శ్రీనివాస్ గ్యాస్ ఏజెన్సీల గోదాములను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గ్యాస్ సరఫరా చేయాలని ఏజెన్సీ వారికి సూచించారు.ఈ సమావేశం లో కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత, జిల్లా వైద్యాధికారి లలితా దేవి, సంక్షేమ శాఖ అధికారులు రామరావు, రామేశ్వరీ దేవి, ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సేయింట్ పీటర్స్ ఫౌండేషన్ హై స్కూల్‌లో ఘనంగా

# 10వ వార్షికోత్సవ వేడుకలు

**జనగామ, మార్చి 14 (డీడీ9 వార్త):**

నీదిగొండ లో సేయింట్ పీటర్స్ ఫౌండేషన్ హై స్కూల్లో 10వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంగ్లీష్ మెంటార్ చిరంజీవీ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరూ సహకరించాలని అతిథులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అపారంజిని, డైరెక్టర్స్ పిన్నిటి ఉపేందర్, స్వాతి, ఉపాధ్యాయులు,రేణుక పక్కిర్ యాదగిరి రెడ్డి, మైలారపు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.




